నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
5 జూన్ 2024
పేజీలు 8

### ఆర్తి

మహిళల సాధికారత అవార్డును ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆర్తి అందుకుంది. యూకే రాజు చార్లెస్-2 దీన్ని అందజేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రెయిచ్ అనే జిల్లాకు చెందిన 18 సంవత్సరాల యువతి ఆర్తి. ఆమె పొందిన అవార్డుకు అమల్‌క్లూనీ మహిళ సాధికారత అవార్డుగా పేరు. ఈ-రిక్షా డ్రైవర్‌గా ఉంటూ ఎందరో మహిళలను స్వయం ఉపాధి దిశగా ఆమె తీసుకెళ్తుంది.

## జాతీయం

**కొలంబో ప్రాసెస్**

- కొలంబో ప్రాసెస్‌కు భారత్ నాయకత్వ బాధ్యతను స్వీకరించింది. 2024-26 సంవత్సరానికి ఈ పదవిని భారత్ చేపట్టింది. వలసలను ఒక క్రమబద్ధంగా సురక్షితం చేసేందుకు ఉద్దేశించిన వ్యవస్థ ఇది. 2003లో ఏర్పాటయ్యింది.

**329 (బి)**

- ఆర్టికల్ 329 (బి) ని ఎన్నికల సంఘం వినియోగించింది. ఎన్నికలు జరుగుతున్న సమయంలో సుప్రీంకోర్ట్ జోక్యాన్ని నివారించేందుకు ఉద్దేశించింది ఇది. దీనికి సంబంధించి గతంలో వచ్చిన పలు కేసులు, తీర్పులు

1) **పొన్నుస్వామి వర్సెస్ రిటర్నింగ్ ఆఫీసర్ నమక్కల్:** ఎలక్షన్ అంటే నోటిఫికేషన్ ఇచ్చింది మొదలు, ఫలితాలు వెలువడే వరకు ఉండే ప్రక్రియగా ఈ కేసులో సుప్రీంకోర్ట్ చెప్పింది.
2) **వెంకటాచలం వర్సెస్ ఏ స్వామికన్:** అధికరణలు 191, 193కి సంబంధించిన అనర్హతల సమయంలో 329 (బి) అనువర్తనం కాదు.
3) **ఇందర్‌జిత్ బారువా వర్సెస్ ఈసీ:** 'ఎన్నికలు' అనే పదం నుంచి ఎలక్టోరల్ రోల్ తయారీని మినహాయించింది ఈ కేసులోనే.
4. **హరికృష్ణ లాల్ వర్సెస్ అటల్ బిహారీ వాజ్‌పేయి:** ఎన్నికల అభ్యర్థులుగా ఎన్నికల సంఘం గుర్తించిన వారే పిటిషన్ దాఖలు చేయడానికి అవకాశం ఉంటుందని ఈ కేసులో అలహాబాద్ హైకోర్ట్ తీర్పు చెప్పింది.

**వృద్ధి రేటు**

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 7% ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసింది. స్థూల ఆర్థిక వ్యవస్థలోని అన్ని విభాగాలు మంచి వృద్ధి పయనంలో ఉన్నాయని ఆర్‌బీఐ తన




## ఆర్థిక రంగం

వార్షిక నివేదికలో పేర్కొంది. అలాగే బ్యాంకింగ్ సేవలకు సంబంధించి ఆర్‌బీఐ మూడు కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చింది. అవి..

1. **పీఆర్‌ఏవీఏఏహెచ్:** ఇది ఒక వెబ్ ఆధారిత పోర్టల్. ఆర్‌బీఐ నుంచి లైసెన్స్‌లు లేదా అనుమతులు కావాలంటే దీని ద్వారా పొందవచ్చు. దీని పూర్తి రూపం- ప్లాట్‌ఫామ్ ఫర్ రెగ్యులేటరీ అప్లికేషన్, వ్యాలిడేషన్ అండ్ ఆథరైజేషన్. ప్రస్తుతం ఇందులో 60 అనువర్తనాలు అందుబాటులో ఉన్నాయి.
2. **రిటెయిల్ డైరెక్ట్ మొబైల్‌యాప్:** ప్రభుత్వ సెక్యూరిటీస్ మార్కెట్‌లో పెట్టుబడుల కోసం దీన్ని ఆర్‌బీఐ అందుబాటులోకి తెచ్చింది.
3. **ఫిన్‌టెక్ రిపాజిటరీ:** ఫిన్‌టెక్ సంస్థలు, వాటి కార్యకలాపాలు, సాంకేతిక వినియోగం తదితర సమాచారాన్ని ఇందులో ఆర్‌బీఐ నిక్షిప్తం చేసింది.

**ఎస్‌బీఐ నివేదిక**

- 2023-24 ఆర్థిక సంవత్సరంలో చివరి త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ 7.4% వృద్ధి చెందిందని ఎస్‌బీఐ తన తాజా పరిశోధన పత్రంలో పేర్కొంది. అలాగే మొత్తం ఆర్థిక సంవత్సరంలో ఇది 8% ఉంటుందని వెల్లడించింది.

**హెచ్‌సీయూకు గుర్తింపు**

- హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. స్టడీ అబ్రాడ్ ఎయిడ్ సంస్థ ఈ ఎంపిక ప్రక్రియను చేపట్టింది. 20 ఆసియా దేశాల్లోని 3349 విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోగా అందులో కేవలం 12% మాత్రమే ఎంపికయ్యాయి. ఇందులో హెచ్‌సీయూ కూడా ఉంది.

**జయ జయహే తెలంగాణ**

- తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2.30 నిమిషాల నిడివితో ఒకటి, 13.30 నిమిషాల నిడివితో మరో రూపంలో దీన్ని ఆమోదించారు.

**వెండి నాణేలు లభ్యం**

- గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా

## తెలంగాణ

తవ్వకాలు జరుపుతుండగా రాతి డబ్బాలో వెండి నాణేలు దొరికాయి. సిద్దిపేట జిల్లా మద్దూర్ మండలం నర్సాయపల్లిలో గుర్తించిన డబ్బాలో 20 వెండి నాణేలు, రెండు ఉంగరాలు ఉన్నాయి. 238 గ్రాముల



బరువు ఉన్నాయి. నాణేలపై పర్షియన్ భాష వివరాలు ఉన్నాయి. అసఫ్‌జాహీల కాలం నాటివిగా వీటిని గుర్తించారు.

**సింగిల్‌యూజ్ ప్లాస్టిక్**

- ఒకసారి వినియోగించి విసిరిపారేసే ప్లాస్టిక్‌ను అమ్రాబాద్ పెద్ద పులుల అభయారణ్యంలో నిషేధించారు. జూలై 1 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. 2611.4 చదరపు కిలోమీటర్లు ఉండే ఈ అభయారణ్యం నాగర్‌కర్నూలు, నల్లగొండ జిల్లాల్లో విస్తరించి ఉంది.

**కృష్ణ ఎల్లా**

- భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లాకు అమెరికాలోని జాన్స్ హాప్‌కిన్స్ బ్లూమ్‌బెర్గ్ స్కూల్ పబ్లిక్ హెల్త్ నుంచి ప్రతిష్ఠాత్మక డీన్స్ మోడల్ లభించింది.

## సైన్స్ అండ్ టెక్నాలజీ

**3డీ ఇంజిన్**



- ఐఐటీ మద్రాస్‌కు చెందిన అంతరిక్ష అంకుర సంస్థ అగ్నికుల్ కాస్మోస్ 3డీ ప్రింటెడ్ రాకెట్ ఇంజిన్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఇది అనేక ప్రత్యేకతలు కలిగినది. అవి..
- ఇది భారతదేశంలో సెమీ క్రయోజెనిక్ ఇంజిన్‌తో ప్రయోగించిన తొలి రాకెట్
- పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు
- భారతదేశంలో తొలి ప్రైవేట్ లాంచ్‌ప్యాడ్ 'ధనుష్' నుంచి జరిగిన తొలి ప్రయోగం ఇదే. ఇది ఆంధ్రప్రదేశ్‌లో ఉంది.

**రుద్రఎం**

- గాలిలో నుంచి ఉపరితలానికి ప్రయోగించే రుద్ర ఎం-2 క్షిపణిని భారత రక్షణ అభివృద్ధి పరిశోధన సంస్థ విజయవంతంగా ప్రయోగించింది. సూ-30 ఎంకే-1 అనే వేదిక నుంచి చేసిన ఈ ప్రయోగం విజయవంతం అయింది. ఈ ప్రయోగాన్ని ఒడిశాలో చేపట్టారు.

**టీసీఎస్-ఐఐటీ బాంబే**

- భారత్‌లో తొలిసారిగా క్వాంటమ్ డైమండ్ మైకోచిప్ ఇమేజర్‌ను తయారు చేయడానికి టాటా కన్సల్టెన్సీ సంస్థ, ఐఐటీ బాంబే ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

## వార్తల్లో వ్యక్తులు

**సత్యదీప్ గుప్తా**



- ఒక సీజన్‌లో ఎవరెస్ట్ శిఖరం, అలాగే లోట్సే శిఖరాలను అధిరోహించిన తొలి వ్యక్తిగా భారత్‌కు చెందిన పర్వతారోహకుడు సత్యదీప్ గుప్తా రికార్డ్ సృష్టించారు. ఈ రెండింటిని కూడా 11 గంటల 15 నిమిషాల్లో ఆయన అధిరోహించారు.

**కబాక్ యానో**



- అరుణాచల్‌ప్రదేశ్‌లోని నైషి అనే గిరిజన సామాజిక వర్గానికి చెందిన కబాక్ యానో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారు. ఈ సామాజిక వర్గం నుంచి ఈ ఘనతను సాధించిన తొలి మహిళగా, అరుణాచల్‌ప్రదేశ్ నుంచి ఐదో మహిళగా ఆమె రికార్డ్ నెలకొల్పారు.

**అలమయే హలినా**

- మధ్య ఆఫ్రికాలోని చాద్ దేశ నూతన ప్రధానిగా అలమయే హలినా ఎన్నికయ్యారు.



**గితానస్ నౌసెడా**

- లిథువేనియా నూతన అధ్యక్షుడిగా గితానస్ నౌసెడా విజయం సాధించారు.

**ఐక్యరాజ్యసమితి**

- 1960 నుంచి భూతాపాన్ని అరికట్ట గలిగి ఉంటే ప్రపంచ జీడీపీ 37% అధికంగా ఉండేదని ఐక్యరాజ్యసమితి అధ్యయనాలు వెల్లడించాయి. భూతాపంతో విపత్తులు పెరగడం, ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని పేర్కొంది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఈ గణాంకాలు చేపట్టినట్లు వెల్లడించింది.

**ప్రీఫైర్**

- ప్రీఫైర్ పేరుతో నాసా ఒక చిన్న ఉపగ్రహాన్ని ప్రయోగించింది. భూమిపై ఉండే ధ్రువాలను అధ్యయనం చేసేందుకు ఇది ఉద్దేశించింది. పీఆర్‌ఈఎఫ్‌ఐఆర్‌ఈ పూర్తి రూపం- పోలార్ రేడియంట్ ఎనర్జీ ఇన్ ది ఫార్-ఇన్‌ఫ్రారెడ్ ఎక్స్‌పరిమెంట్.



**ప్రపంచ ఆరోగ్య సంస్థ**

- 77వ ప్రపంచ ఆరోగ్య సమావేశానికి మే 27 నుంచి జూన్ 1 వరకు నిర్వహించారు. ఇందులో 'కమిటీ ఎ' కు భారత్‌కు చెందిన అపూర్వ చంద్ర నాయకత్వం వహిస్తున్నారు. సార్వత్రిక వైద్య సదుపాయం, ఆరోగ్య అత్యవసర పరిస్థితి, పర్యావరణ మార్పు-ఆరోగ్యంపై ప్రభావం తదితర అంశాలను ఈ కమిటీ చర్చిస్తుంది.

**వాక్ ది టాక్**

- జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయం, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా 'వాక్ ది టాక్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించాయి. రానున్న అంతర్జాతీయ యోగ దినోత్సవానికి ఇది ఒక సన్నాహక కార్యక్రమం.

**ప్రపంచ వాణిజ్య సంస్థ**

- భారతదేశంలో రైతులకు ఇస్తున్న రాయితీలపై ప్రపంచ వాణిజ్య సంస్థ సమావేశంలో యూకే, యూఎస్ ప్రశ్నించాయి. 2022-23లో భారతదేశంలో ఈ రాయితీలు 50% పెరిగాయని ఆరోపించాయి. ఇవి వ్యవసాయంపై కుదిరిన ఒప్పందానికి విరుద్ధం అని వాదించాయి. అయితే భారత్ వివరణ ఇచ్చింది. రాయితీలు కేవలం పేద రైతులకు మాత్రమే ఇచ్చామని, ఒప్పందం నుంచి వీరి మినహాయింపు ఉందన్న విషయాన్ని గుర్తు చేశాయి.

**ఐఎల్‌వో**

- ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఉద్యోగితపై అంతర్జాతీయ కార్మిక సంస్థ ఒక నివేదికను విడుదల చేసింది. జనాభా-ఉద్యోగిత రేటు రూపంలో ఈ గణాంకాలు విడుదలయ్యాయి. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో 2022లో ఉద్యోగిత రేటు 57.4% ఉండగా, 2023 నాటికి 58.2 శాతానికి చేరింది. దీనికి ప్రధాన కారణం భారతదేశంలో మహిళలకు ఉద్యోగాలు బాగా దొరకడమే.

**మేధో సంపత్తి హక్కుల ఒప్పందం**

- మేధో సంపత్తి, జన్యు వనరులు, సంప్రదాయ పరిజ్ఞానానికి సంబంధించి తొలిసారిగా వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఒప్పందం కుదిరింది. జెనీవా కేంద్రంగా పనిచేసే సంస్థ ఇది. అంత

## అంతర్జాతీయం

ర్జాతీయ స్థాయిలో ఒక చట్టాన్ని కూడా తీసుకురానున్నారు. స్థానిక గిరిజనులు, సామాజిక వర్గాల హక్కులను కూడా పరిరక్షించేలా ఈ తీర్మానంలో అంశాలను పేర్కొన్నారు. వారి పరిజ్ఞానాన్ని గుర్తించడం ఇదే తొలిసారి.

**యూరోపియన్ యూనియన్**

- సౌర ప్యానెళ్లు, విండ్ టర్బైన్‌లు, ఉష్ణ గొట్టాలు తదితర వస్తువులను 40% స్థానికంగానే తయారు చేసుకోవాలని యూరోపియన్ యూనియన్ నిర్ణయించింది. శూన్య ఉద్గార పారిశ్రామిక చట్టాన్ని జూలైలో అమలు చేయాలని కూడా ఈ కూటమి నిర్ణయించింది. హరిత ఉద్గారాలను తగ్గించడంతో పాటు అందుకు సంబంధించిన వస్తువుల తయారీలో కూడా అగ్రగామిగా మారాలని లక్ష్యంగా కూటమి ఎంచుకుంది.

**అరబ్ లీగ్**

- పాలస్తీనా భూభాగాల్లోకి ప్రవేశించి అక్కడి ప్రజలను రక్షించాలని అరబ్ లీగ్ సభ్యులు కోరారు. బహ్రెయిన్ క్యాపిటల్ మనామాలో కూటమిలోని సభ్యులు సమావేశమయ్యారు. మనామా ప్రకటన వెలువరించారు. తక్షణమే గాజాలో కాల్పుల విరమణ ప్రకటించేలా చేయాలని, బలవంతంగా స్థానభ్రంశాన్ని చేయించడాన్ని కూడా నిలిపివేయాలని అరబ్ లీగ్ కోరింది.

**కర్రతో ఉపగ్రహం**

- ప్రపంచంలో తొలిసారిగా కర్రతో ఉపగ్రహాన్ని జపాన్ రూపొందించింది. దీని పేరు లిగ్నోశాట్. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాతో కలిసి దీన్ని ప్రయోగించనున్నది.

**అభిలేఖ పటల్**

- ఒమన్‌లోని భారత సంతతికి చెందిన వ్యక్తులు, ఆ దేశ ప్రగతికి చేసిన కృషి, ఇతర అంశాలను వివరిస్తూ 'అభిలేఖ పటల్'ను రూపొందించారు. 1838 నుంచి భారతీయుల పాత్రను ఇందులో నిక్షిప్తం చేశారు. దీనికి 'ఒమన్ కలెక్షన్-ఆర్కైవల్ హెరిటేజ్ ఆఫ్ ది ఇండియన్ కమ్యూనిటీ' అని పేరు పెట్టారు.

**డ్రోన్లతో ప్రహరీ**

- రష్యాతో సరిహద్దు ఉన్న ఆరు నాటో దేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. డ్రోన్లతో ఒక అడ్డుగోడను నిర్మించాలని నిర్ణయించాయి. ఫిన్లాండ్, నార్వే, పోలెండ్, ఎస్తోనియా, లాత్వియా, లిథువేనియా ఇందులో ఉన్నాయి.



**శాంతి ఒప్పందం ఉల్లంఘన**

- భారత్‌తో కుదిరిన శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ అంగీకరించారు. 1999, ఫిబ్రవరి 21న లాహోర్ ప్రకటన పేరుతో ఇరు దేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. సరిహద్దు వద్ద సంయమనం పాటించాలని, సుస్థిర నిర్ణయాలు ద్వైపాక్షికంగా తీసుకోవాలని ఇందులో పేర్కొన్నారు. అయితే ఇందుకు భిన్నంగా పాకిస్థాన్ కార్గిల్ యుద్ధానికి వెళ్లి తప్పు చేసినట్లు షరీఫ్ తాజాగా ప్రకటించారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

